క్లుప్తంగా

దివ్యాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీ



ట్రైసైకిల్ అందజేస్తున్న దృశ్యం

కొలిమిగుండ్ల: లూయి బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని బుధవారం కొలిమిగుండ్ల భవిత కేంద్రంలో దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, రొలెటర్‌తో పాటు ఇతర ఉపకరణాలను ఐఈఆర్టీలు నూర్‌బాషా, మౌలాబీ పంపిణీ చేశారు. పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు దివ్యాంగులకు సూచించారు.

క్రికెట్ కిట్టు అందజేత



క్రికెట్ కిట్టు అందజేస్తున్న ఎంపీపీ, చైర్మన్

బేతంచెర్ల: మండల పరిధిలోని ముసలాయి చెర్వు గ్రామం యువకులకు బుధవారం ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి క్రికెట్ కిట్టు అందజేశారు. చదువుతోపాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరమని ఈ సందర్భంగా వారు విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో గోరుమాను కొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు, గ్రామస్తులు మునిస్వామి, సుబ్బయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా సాయం పంపిణీ



బాధిత కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న నాయకులు

బనగానపల్లెరూరల్: మండలంలోని పసుపల గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్నరాజుపాళెం గ్రామానికి చెందిన సుగాలిగోపినాయక్(31)అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. దీంతో బుధవారం వైఎస్సార్‌బీమా తక్షణ సాయంగా మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ మోహన్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మోహన్‌బాబు చేతుల మీదుగా మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మోహన్‌బాబు మాట్లాడుతూ వైఎస్సార్ బీమా పథకం పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో భరోసాగా ఉంటుందన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

బనగానపల్లె : పీఆర్‌టీయూ నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆవిష్కరించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్షుడు బాలమద్దిలేటి, ప్రధాన కార్యదర్శి దస్తగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంపుల్లారెడ్డి, అవుకు మండలశాఖ అధ్యక్షుడు షాషావలి, ప్రధాన కార్యదర్శి రఫీ, నాయకులు ముకుందరెడ్డి, హుస్సేన్‌వలి, ఇమాంబాషా, షరీఫ్, సుబ్రహ్మణ్యం, ప్రసాదరావు, శ్రీనివాసరెడ్డి, వెంకటశివుడు, మహబూబ్‌బాషా, వెంకటేశ్వర్లు, అవుకు ఎంఈఓ శ్రీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ. 2లక్షల విరాళం



దాతలను సత్కరిస్తున్న దృశ్యం

డోన్ టౌన్: పట్టణంలోని శ్రీతత్వమసి అయ్యప్పస్వామి దేవాలయంలో చేపట్టిన నిత్యాన్న దాన పథకానికి బుధవారం పోస్టు లక్ష్మయ్య జ్ఞాపకార్థం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పోస్టు ప్రసాద్, చైతన్య దంపతులు రూ. 2,02,232 విరాళం అందజేశారు. అనంతరం దాతలను ఆలయ కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం, చలం, ప్రకాష్‌యాదవ్, అర్జున్, వెంకటేష్, శంకర్, ప్రజా వైద్యశాల మల్లికార్జున, సతీష్ సత్కరించారు.

దివ్యాంగుడికి స్కూటీ అందజేత



స్కూటీని అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బేతంచెర్ల: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం సమీపాన నివాసం ఉండే దివ్యాంగుడు జయరామిరెడ్డికి ప్రభుత్వం నుంచి మంజూరైన స్కూటీని బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు అందజేశారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి ప్రత్యేక చొరవతో స్కూటీ మంజూరైందని ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, బల్లాని సూర్య పాల్గొన్నారు.

'వైఎస్సార్ పింఛన్ కానుక' చరిత్రాత్మకం

- పేదలకు అండగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం
- హామీలన్నీ అమలు చేసిన ఘనత సీఎం జగనన్నదే
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- పింఛన్ వారోత్సవాల్లో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

కోవెలకుంట్ల: రాష్ట్రంలో 39 లక్షల పింఛన్లు ఉండగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడున్నరేళ్లలో వైఎస్సార్ పింఛన్ కానుక ద్వారా 64.06 లక్షలకు పెంచడం చరిత్రాత్మక ఘట్టమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. పట్టణ శివారులోని వీఆర్, ఎస్ఆర్ ఫంక్షన్ హాలులో బుధవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పింఛన్ల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ కానాల కామేశ్వరమ్మ, ఎంపీపీ భీమిరెడ్డి రమాదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు గోపిరెడ్డి వెంకటలక్ష్మమ్మ, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ, ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ దిల్క్‌బాషా, ఉపాధ్యక్షురాలు షాజహాన్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, మండల ఇన్‌చార్జ్ భీమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పింఛన్ల పంపిణీకి నెలకు కేవలం రూ. 400 కోట్లు మాత్రమే ఖర్చు చేసేదని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నెలకు రూ. 1,765 కోట్లు వెచ్చిస్తోందని వెల్లడించారు. ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ. 2వేల పింఛన్‌ను రూ. 3వేల వరకు పెంచుకుంటూ పోతామని ఇచ్చిన హామీని తూచ తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు. మూడున్నరేళ్ల కాలంలో బనగానపల్లె నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 6,654 పింఛన్లు పెరిగాయని గుర్తు చేశారు.

తలెత్తుకుని తిరిగేలా సంక్షేమ పాలన

రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ తలెత్తుకుని తిరిగేలా సీఎం వైఎస్ జగన్‌మోమన్‌రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని తెలిపారు. పేద కుటుంబాలు, మహిళలు, రైతులు సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని వైఎస్సార్ చేయూత, ఆసరా, అమ్మఒడి, రైతు భరోసా, విద్యా దీవెన, వసతిదీవెన వంటి 32 పథకాలల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతోందన్నారు. ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. ఎలాంటి అక్రమాలు, అవినీతికి తావులేకుండా అర్హతే ప్రామాణికంగా గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా కుల, మత, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఇంటికిచేరుతున్నాయన్నారు. ఈ వ్యవస్థలను మెచ్చి దేశంలోని పలు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్‌వైపు చూస్తున్నాయన్నారు. సంక్షేమ పాలన దేశానికే ఆదర్శం కాగా ప్రజలకు మేలు జరుగుతుంటే ఓర్వలేక టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, నాయకులు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అనంతరం లబ్ధిదారులకు కొత్త పింఛన్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎల్వీ సుధాకర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, లోకేశ్వరరెడ్డి, డీవీ శేషిరెడ్డి, మోహన్‌రెడ్డి, బాల మద్దిలేటి, ఎంపీడీఓ మహబూబ్‌దౌలా, తహసీల్దార్ పుష్పకుమారి, ఈఓపీఆర్డీ రాధిక, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఎల్ఐసీ రామసుబ్బారెడ్డి, చిక్కేపల్లి రామకృష్ణారెడ్డి, ప్రసాదరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగార్జునరెడ్డి, రాంశంకర్‌రెడ్డి, వీరారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సహదేవరెడ్డి సుధాకర్‌రెడ్డి, దశరథరామిరెడ్డి, అక్బర్‌బాషా, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా పింఛన్ల పండగ



కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

కోవెలకుంట్ల: పింఛన్ మొత్తం పెంపు, కొత్త పింఛన్లతో ఊరూరా పండగ వాతావరణం నెలకొందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. బుధవారం మధ్యాహ్నం మండల కేంద్రం సంజామల స్త్రీశక్తి భవనంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పింఛన్ కానుక వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యేతోపాటు ఎంపీపీ పోచా రమాదేవి, మండల ఉపాధ్యక్షులు చిన్నబాబు, రాజశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి పోచా శీలారెడ్డి, అదనపు కార్యదర్శి గుండం సూర్యప్రకాష్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫించన్ల పెంపుతో అవ్వాతాతలు, అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ముల్లో ఆనందం వెల్లి విరుస్తోందన్నారు. నియోజకవర్గంలోని బనగానపల్లె, కోవెలకుంట్ల, సంజామల, అవుకు, కొలిమిగుండ్ల మండలాల్లో 1,286 కొత్త పింఛన్లు మంజూరయ్యాయన్నారు. అర్హతే ప్రామాణికంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పోచా వెంకట్రామిరెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, ఎగ్గోని, నట్లకొత్తూరు సర్పంచ్‌లు అసద్ ఆలీఖాన్, యాతం రవి ప్రకాష్‌రెడ్డి, ఎంపీడీఓ విజయ్‌కుమార్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ అనిల్‌కుమార్, నాయకులు శివరామిరెడ్డి, తులసీశ్వరరెడ్డి, ఎస్సీ బాబు, బత్తుల రామచంద్రారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నాగేశ్వరరెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌యార్డును అభివృద్ధి పథంలో నడిపించాలి

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల మార్కెట్‌యార్డును అభివృద్ధి పథంలో నడిపించి జిల్లాలో అగ్రగామిగా నిలుపాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సూచించారు. బుధవారం మార్కెట్ యార్డులో చైర్‌పర్సన్ కానాల కామేశ్వరమ్మ అధ్యక్షతన ఇటీవల నూతనంగా నియమించిన పాలక మండలితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యార్డు పరిధిలోని కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల మండలాల రైతులకు అంకితభావంతో సేవలను అందజేయలన్నారు. సెస్ వసూలుపై ప్రత్యేక దృష్టి సారించి మార్కెట్‌యార్డు ఆదాయానికి కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి తీర్మానం చేశారు. కార్యక్రమంలో యార్డు వైస్ చైర్మన్ రామసుబ్బయ్య, సెక్రటరీ మురళీధర్‌రెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

డోన్‌కు చేరిన దివ్యాంగుడి సైకిల్ యాత్ర



డోన్ టౌన్: విశాఖపట్నానికి రైల్వే జోన్, ఆంధ్రకు ప్రత్యేక హోదా కల్పించాలనే నినాదంతో ఇచ్ఛాపురం నుంచి అనంతపురం వరకు దివ్యాంగుడు నెయ్యల ప్రసాద్ చేపట్టిన ట్రై సైకిల్ యాత్ర బుధవారం డోన్ చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్ఛాపురంలో 2018లో ప్రారంభించిన సైకిల్ యాత్ర 2022లో నంద్యాలకు చేరుకోగానే లాక్ డౌన్ కారణంగా ఆపేసి డిసెంబర్ 19న నంద్యాల నుంచి ప్రారంభించినట్లు తెలిపారు. ఉమ్మడి 13 జిల్లాలో పర్యటించి చివరగా అనంతపురంలో యాత్ర ముగించాక ఢిల్లీ వెళ్లి ప్రధాన మంత్రిని కలువనున్నట్లు తెలిపారు.

సమన్వయంతో ముందుకు సాగాలి

- కన్వీనర్లు, వలంటీర్లు ప్రజలకు మరింత చేరువ కావాలి
- రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్రమీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు

ప్యాపిలి: వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు, వలంటీర్లను సమన్వయంతో ముందుకు సాగాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో బుధవారం వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు, వలంటీర్లతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. జెడ్పీటీసీ మాజీ సభ్యులు దిలీప్ చక్రవర్తి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజవకర్గ పరిశీలకులు కోన మురళీధర్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నారని తెలిపారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నామనే విషయాన్ని కన్వీనర్లు, వలంటీర్లు ప్రజలకు వివరించాలని సూచించారు. వలంటీర్ల ద్వారా పార్టీ కన్వీనర్లు లబ్ధిదారుల వివరాలు తెలుసుకుని గడప గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. అర్హత ఉన్నప్పటికీ ప్రభుత్వ పథకాలు అందనివారు ఉంటే వెంటనే వలంటీర్‌తో కలిసి బాధ్యతగా వర్తింపజేయాలని సూచించారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో డోన్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బొర్రా మల్లికార్జునరెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి, జంగం చంద్రశేఖర్, వి. శ్రీనివాసరెడ్డి, రామసుబ్బయ్య, చంద్రశేఖర్ రెడ్డి, రాజా మురళీకృష్ణ, పర్వతం వాసురెడ్డి, జలదుర్గం రసూల్, అలేబాదు బాలయ్య, కొండయ్య, మహేశ్వర్‌రెడ్డి, కరణం మధన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



వృద్ధురాలికి పింఛన్ సొమ్ము అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

కొలిమిగుండ్ల: అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఫలాలు అందజేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం వైఎస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాల్లో భాగంగా కొలిమిగుండ్లలోని షిర్డీసాయి ఫంక్షన్ హాల్‌లో మండలానికి కొత్తగా మంజూరైన 203 మంది లబ్ధిదారులకు రూ.2750 చొప్పున పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతలుగా పింఛన్ సొమ్ము పెంచడంతో లబ్ధిదారుల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. దేశంలో పిల్లలకు డబ్బులిచ్చి చదువు చెప్పిస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం మాత్రమే అన్నారు. కరోనా క్లిష్టపరిస్థితుల్లో సైతం ఏఒక్క పథకాన్ని ఆపలేదని గుర్తు చేశారు. ఒకే సారి 1.30 లక్షల సచివాలయ ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం దేశంలో ఎక్కడా లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్బరాజు, ఎంపీపీ కారపాకుల నాగవేణి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, వైస్ ఎంపీపీలు దస్తగిరి, కృష్ణారెడ్డి, హనుమంతుగుండం సొసైటీ అధ్యక్షుడు మూల ఈశ్వరరెడ్డి, కోవెలకుంట్ల మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడు రామసుబ్బయ్య, నాయకులు పేరం సత్యనారాయణరెడ్డి, సత్తిగారి రామిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

మీరెందుకు చేయకలేక పోయారు?

పారదర్శకంగా అవినీతికి ఆస్కారం లేకుండా పేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తుంటే టీడీపీ నాయకులకు ఖర్మ పట్టి బాదుడే బాదుడే, ఇదేం ఖర్మరా బాబు అంటూ గ్రామాల్లో తిరుగుతున్నారని ఎమ్మెల్యే కాటసాని ఎద్దేవా చేశారు. టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో ఏనాడైనా పేద ప్రజల గురించి ఆలోచించారా అని ప్రశ్నించారు. మీ పాలనలో ఇన్ని మంచి పథకాలు ఎందుకు అమలు చేయలేక పోయారని నిలదీశారు. మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి మాత్రం నిత్యావసర ధరలు పెరిగాయ్... గ్యాస్ ధక పెరిగిందీ... అంటూ ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడడం సమంజసం కాదన్నారు. ధరల విషయంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం ఉండదని, కేంద్ర ప్రభుత్వం మీద ఆధారపడి ఉంటుదన్న విషయం తెలియక మాట్లాడుతున్నారని ఈ సందర్భంగా కాటసాని విమర్శించారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



రోడ్డు పనులకు భూమి చేస్తున్న ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి

డోన్ రూరల్ : గ్రామాల అభివృద్ధే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఎద్దుపెంట నుంచి మిద్దెపల్లి వరకు రూ.2.50కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు ఏర్పాటు పనులకు బుధవారం సర్పంచ్ బంగారు జయచంద్రతో కలిసి ఎంపీపీ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సహకారంతో గ్రామాలను అన్నివిధాలు అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. గ్రామీణులకు కావాల్సిన మౌలిక వసుతులు అన్నీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. తాగునీటి వసతితోపాటు రోడ్లు, మురుగు కాల్వలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రామచంద్రుడు, జెడ్పీటీసీ సభ్యుడు రాజ్‌కుమార్ యాదవ్, వైఎస్ ఎంపీపీ ఎర్రిస్వామి, ఏఈ మహేష్, నాయకులు కృష్ణారెడ్డి, తిమ్మారెడ్డి, సుధాకర్, శ్రీనివాసులు, భాస్కర్, నారాయణ, సిరి నాగప్ప,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ఏర్పాట్లు

కొలిమిగుండ్ల: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల ఎదురుగా జాతీయ రహదారి 544–డీ చెంతనే ఏర్పాటవుతున్న జగనన్న కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రహ్మణ్యం వైఎస్సార్‌సీపీ నేత పేరం సత్యనారాయణరెడ్డితో కలిసి కాలనీలో పర్యటించారు. నాలుగు చోట్ల కాలనీలో తాత్కాలికంగా లబ్ధిదారుల సౌకర్యం కోసం మినీ ట్యాంక్‌లు ఏర్పాటు కోసం స్థలాలను ఎంపిక చేశారు. 330 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయగా కుడా కింద ప్రస్తుతం 96 ఇళ్లు మంజూరు కావడంతో నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయి. కాలనీలో ఇప్పటికే రెండు చోట్ల బోర్లు వేసి చేతి పంపులు అమర్చారు. విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు స్తంభాల ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. పది రోజుల్లో బోరుకు మోటార్ అమర్చి మినీ ట్యాంక్‌లకు నీటి సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

పింఛన్ పంపిణీ



పెన్షన్ కానుకను అందజేస్తున్న సర్పంచ్ చిన్న మద్దమ్మ

బేతంచెర్ల: మండల పరిధిలోని కొలుములపల్లె గ్రామంలో బుధవారం సర్పంచ్ చిన్న మద్దమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎద్దులన్న చేతుల మీదుగా వైఎస్ఆర్ పెన్షన్ కానుకను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగ ప్రసాద్, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ హసీనా తదితరులు పాల్గొన్నారు.

మలుపుల వద్ద కంపచెట్లు తొలగింపు

కొలిమిగుండ్ల: మండలంలోని ప్రధాన రహదారుల వెంట ప్రమాదకరంగా ఉన్న మలుపుల వద్ద పెరిగిన కంపచెట్ల తొలగింపునకు ఎస్ఐ రమేష్‌రెడ్డి చర్యలు చేపట్టారు. ఈ మేరకు బుధవారం జేసీబీ సాయంతో కార్మికులు ఏపుగా పెరిగిన కంపచెట్లను తొలగించారు. కొలిమిగుండ్ల కస్తూర్బా పాఠశాల సమీపంతో పాటు బెలుం శింగవరం తదితర గ్రామాల్లోని మలుపుల వద్ద కంపచెట్లు రోడ్లను ఆక్రమించడంతో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రమాదాలు జరుగకుండా ఈ చర్యలు తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు ఎస్ఐకి కృతజ్ఞతలు తెలిపారు.

రేషన్ బియ్యం సీజ్

బనగానపల్లెరూరల్: మండలంలోని నందివర్గం పోలీసు స్టేషన్ పరిధిలోని పలుకూరు జెడ్పీ ఉన్నత పాఠశాల వెనుకవైపు అక్రమంగా నిల్వ ఉంచిన 30 ప్యాకెట్ల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు సీజ్ చేసినట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి బుధవారం తెలిపారు. పలుకూరుకు చెందిన వెంకటయ్య పీడీఎస్ బియ్యం నిల్వ ఉంచారనే సమాచారం మేరకు అధికారులు తనిఖీ చేసి సీజ్ చేశారన్నారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.



ప్రధాన రహదారులపై దట్టంగా కురుస్తున్న పొగమంచు

● వీడని పొగమంచు!

స్థానిక వ్యవసాయ సబ్ డివిజన్‌ను ఐదు నుంచి పొగమంచు వీడడం లేదు. బుధవారం తెల్లవారుజామున 5.30 గంటలకు ప్రారంభమైన పొగమంచు ఉదయం 9 గంటల వరకు దట్టంగా కురిసింది. నంద్యాల, ఆళ్లగడ్డ, జమ్మలమడుగు, కర్నూలు, తాడిపత్రి ప్రధాన రహదారులు పొగమంచుతో నిండిపోయాయి. వాహన చోదకులు లైట్లు వేసుకుని రాకపోకలు సాగించారు. ఈ ఏడాది రబీ సీజన్‌లో సాగు చేసిన పప్పుశనగ, మినుము, కంది, తదితర పంటలను కప్పేసింది. దట్టంగా కురుస్తున్న పొగమంచు పప్పుశనగకు నష్టం చేకూరుస్తుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. – కోవెలకుంట్ల

8 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

బేతంచెర్ల: పట్టణంలోని శేషారెడ్డి ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 8వ తేదీ నుంచి సంక్రాంతి పండుగను పురస్కరించుకుకొని బేతంచెర్ల మార్నింగ్ క్రికెట్ టీమ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రాజేష్, నజీర్, కుమార్, శివ, రాముడు, మహేష్ బుధవారం తెలిపారు. గెలుపొందిన జట్లుకు ప్రథమ బహుమతి నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి సహకారంతో రూ.30 వేలు, ద్వితీయ బహుమతి మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామ చంద్రుడు సహకారంతో రూ. 20 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈనెల 7వ తేదీలోపు రూ.800 ఎంట్రీఫీజు చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాలన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న నాయకులు, అధికారులు

డోన్ టౌన్: కులమతాలు, పార్టీలు, వర్గాలు, ప్రాంతాలకు అతీతంగా అర్హులందరికీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుందని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. స్థానిక 12వ వార్డులో 8వ సచివాలయ పరిధిలో వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్లు స్వర్ణలత, మైలాబీ, ఫాతీమా, రమణ, హరినాథ్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, నాగేంద్ర, రమాదేవిల ఆధ్వర్యంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలో విస్తృతంగా పర్యటించిన నాయకులు గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు మున్సిపల్ చైర్మన్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంకితభావంతో కృషి చేస్తున్నారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్లు కల్పించిన ఘనత జననేత జగన్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పోస్టు ప్రసాద్, సతీష్,, జనార్ధన్, సుధాకర్, శ్రీధర్ నాయుడు, డంకేష్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సూత్రాలు పాటించాలి



సర్వే వివరాలు పరిశీలిస్తున్న విజయకుమారి

డోన్ టౌన్: ప్రతిఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలని, ప్రత్యేకించి క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా క్షయవ్యాధి నిర్మూలన అధికారి డాక్టర్ విజయకుమారి సూచించారు. పట్టణంలోని ఇందిరానగర్‌లో ఇంటింటా చేపట్టిన క్షయవ్యాధి సర్వేను బుధవారం ఆమె పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి ఆరోగ్య వివరాలు సేకరించారు. దీర్ఘకాలంగా దగ్గు ఆయాసం ఉంటే సమీప ప్రభుత్వ ఆసుత్రులలో రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. క్షయ వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం ఉచితంగా మందులు ఇస్తుందని, క్రమం తప్పకుండా ఆరు నెలల వాడితే రోగం నయం అవుతుందన్నారు. కార్యక్రమంలో టీబీ చికిత్స సూపర్‌వైజర్ ధర్మశేఖర్, ల్యాబ్ సూపర్‌వైజర్ ఇమ్రాన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నవరత్నాల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కాటసాని ఓబులరెడ్డి, నాయకులు

బనగానపల్లె: వైఎస్సార్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాల పథకాలకు సంబంధించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్లను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆయన తనయుడు కాటసాని ఓబులరెడ్డిలు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలు తెలియజేసే విధంగా క్యాలెండర్ రూపొందించడం అభినందనీయమన్నారు. పట్టణంలోని ఆయన స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గుండం నాగేశ్వర రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, నాయకులు బండి బ్రహ్మానంద రెడ్డి, అంబటి రవికుమార్‌రెడ్డి, యల్లయ్య, సుదర్శన్ రెడ్డి, దుర్గ, మహబూబ్‌వలి, సురేష్, శివశంకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మహేంద్ర, చంద్రమౌళి పాల్గొన్నారు.